# పత్రిక మాసపత్రిక

మోనిక పబ్లికేషన్స్‌నుంచి కొత్త సహస్రాబ్దం ఆరంభంలో (2000 నవంబర్) ఆవిర్భవించింది ‘పత్రిక’ మాస పత్రిక. పాఠకులకు తక్కువ ధరలో ఎక్కువ రచనల్ని అందించే లక్ష్యాన్ని ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగిస్తోంది. శ్రీ ఇనగంటి వెంకటరావు ప్రధాన సంపాదకులు. సుప్రసిద్ధ రచయిత, పాత్రికేయులు శ్రీ శ్రీరమణ దీనికి గౌరవ సంపాదకులు. ‘పత్రిక’ పరిచయానికి మచ్చుకి జనవరి (2009) సంచిక పరిశీలిద్దాం.

ముఖచిత్రం బాపు ‘ముత్యాల ముగ్గు’. విముఖచిత్రం దివంగత దిగంబరుడు ‘జ్వాలాముఖి’ (మధ్య పేజీలలో వీరికి అశ్రుతర్పణాల నివాళి ఉంది). నాలుగు కొత్త కథలు, ‘ఆణి ముత్యాలు’ పేరిట ఓ పాత కథ. ముప్పై ఏడు కవితలు, మినీ కవితలు. వాస్తవ జీవితంలోని వివిధ అంశాలతో మానవ సంబంధాలని ముడి పెట్టే శ్రీరమణ విలక్షణ హాస్య, వ్యంగ్య శీర్షిక. ప్రముఖ రచయిత ‘భరాగో’ ద్వారా మరుగున పడ్డ చాసో కథ ‘ఆఽవెఽత’ పరిచయం. వివిధ సభల విశేషాంశాలని విస్తృతంగా (13 పేజీల్లో) అందజేసే ‘సభాపర్వం’. సి.పి.బ్రౌన్ అకాడమీతో కలిసి ఎన్నిక చేసిన సంక్రాంతి లక్ష్మి పద్యాలు. చాటు పద్య కవిత్వ చమత్కారాన్ని పరిచయం చేసే వ్యాసం. ‘పత్రికా సమీక్ష’ పేరిట పుస్తక సమీక్ష. ‘ప్రతిస్పందన’ పేరిట పాఠకుల ఉత్తరాలు. ప్రతి పేజీనీ ఆసక్తికరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఈ 64 పేజీల ‘పత్రిక’ విలువ కేవలం 5 రూపాయలు. పోస్టు ద్వారా తెప్పించుకుందుకు- సంవత్సర చందా 60 రూపాయలు- మోనిక పబ్లికేషన్స్, 103, నవ నిర్మాణ్ నగర్, రోడ్ నెం. 71, జూబ్లీ హిల్స్, హైదరాబాదు 500 033కి తమ చిరునామా ఇస్తూ మనియార్డరు పంపాలి. చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించబడవు.

రచయితలు, పాఠకులు నెలనెలా కొని చదవడానికి అనువైన వెల, రచనలు ‘పత్రిక’ ప్రత్యేకత.